**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605194

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | శనివారం 1 జూన్ 2024 | పేజీలు : 4 వెల : రూ.2

## టీచర్ల బదిలీలు,పదోన్నతులకు లైన్ క్లియర్...



**మన వార్త** ఎన్నికల కోడ్ ముగియగానే ఈ ప్రక్రియను ప్రారంభించే అవకాశం ఉంది. దీంతో దాదాపు 60000 వేల మంది టీచర్లు టాన్స్‌ఫర్ అయ్యే అవకాశం ఉంది. టెట్ అర్హతతో సంబంధం లేకుండానే పదోన్నతులు కల్పించాలని హైకోర్టు ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెల్సిందే.అలాగే తెలంగాణ టెట్ ఫలితాల అనంతరం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు ఉంటాయని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపిన విషయం తెల్సిందే.దాదాపు 11,062 ఉపాధ్యాయ పోస్టులు అందుబాటులోకి. కానీ డీఎస్సీ ద్వారా అదనంగా 11,062 ఉపాధ్యాయ పోస్టులు అందుబాటులోకి వస్తున్నాయని, అన్నింటినీ కలిపి హేతుబద్ధీకరణ చేపడతామని తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చేస్తామని గతంలో బుర్రా వెంకటేశం తెలిపారు. అలాగే ప్రైవేటు పాఠశాలల్లో రుసుముల నియంత్రణకు 3-4 నెలల్లో కొత్త చట్టం తెచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని తెలిపారు.ప్రైవేటు స్కూల్స్‌లో ఇష్టారాజ్యంగా ఫీజు వసూలు.కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు ఇష్టారాజ్యంగా పెంచుతున్నారనే ఫిర్యాదులు చాలా ఎక్కువగా వస్తున్నాయి. ఈ పరిస్థితిని నివారించేందుకు ప్రత్యేక చట్టం రూపకల్పనపై ప్రభుత్వం దృష్టిసారించిందని తెలిపారు.పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు నమోదును.ఈ విద్యాసంవత్సరంలో ప్రవేశాలు పెంచేందుకు బడిబాట కార్యక్రమాన్ని, విద్యార్థుల్లో వ్యక్తిత్వ, మానసిక వికాసం, దేహదారుఢ్యం పెంపొందించేందుకు ప్రత్యేక సాంస్కృతిక, క్రీడాశిక్షణ తరగతులు నిర్వహిస్తామని, వారంలో నాలుగు రోజుల పాటు ఇవి ఉంటాయని, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ద్వారా వీటిని చేపడతామని, పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు నమోదును పకడ్బందీగా నిర్వహించేందుకు ముఖ గుర్తింపు విధానంతో పనిచేసే యాప్‌ను ప్రవేశపెడతామని తెలిపారు.

## వేలమంది తెలంగాణ బిడ్డలను చంపిన బలిదేవత ఎవరు..?



హైదరాబాద్ **మన వార్త** : కాంగ్రెస్ పార్టీపైన, గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో తెలంగాణ సమాజానికి జరిగిన ద్రోహాలపైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎక్స్ వేదికగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన దారుణాలను ప్రశ్నించారు. తెలంగాణలో వేలమంది ఎవరివల్ల అమరులయ్యారు..? అమరువీరుల స్థూపం ఎవరివల్ల నిర్మించాల్సి వచ్చింది..? అంటూ ప్రశ్నల పరంపరను మొదలుపెట్టారు. హైదరాబాద్ రాష్ట్రాన్ని వేరుగానే ఉంచాలని, ఆంధ్రాతో కలుపవద్దని పోరాడిన విద్యార్థులపై సిటీ కాలేజీ దగ్గర కాల్పులు జరిపింది ఎవరు..? 1969-71 తొలిదశ ఉద్యమంలో 370 మంది తెలంగాణ బిడ్డలను కాల్చి చంపింది ఎవరు..? 1971 పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లలో తెలంగాణ ప్రజాసమితి పార్టీని గెలిపిస్తే.. ఆ పార్టీని మాయం చేసింది ఎవరు..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ విధంగా కాంగ్రెస్ ద్రోహాలను ఒక్కొక్కటిగా ప్రశ్నల రూపంలో ప్రస్తావిస్తూ.. ఆ ప్రశ్నలకు 'కాంగ్రెస్ పార్టీ' అనే సమాధానాలను ఇస్తూ పోయారు. చివరగా 'రేవంత్‌రెడ్డి చెప్పినట్టుగా వేలాది మంది తెలంగాణ బిడ్డలను చంపిన బలిదేవత ఎవరు..?' అనే ప్రశ్నను సంధించారు. ఈ ప్రశ్నకు మాత్రం 'కాంగ్రెస్ పార్టీ' అనే సమాధానం ఇవ్వకుండా ఖాళీగా వదిలేశారు. ఎవరు అనేది నెటిజన్‌లే చెప్పాలి అన్నట్టుగా డ్యాష్ పెట్టి వదిలేశారు.

మన వార్త

MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## రాష్ట్ర చిహ్నం జోలికి పోకుండా అభివృద్ధిపై దృష్టి పెట్టాలి..



**మన వార్త** జయ జయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా రూపొందించడం అభినందనీయమని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. అయితే రాష్ట్ర చిహ్నం మార్చకపోవడమే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర చిహ్నం జోలికి వెళ్లకుండా.. రాష్ట్ర అభివృద్ధిపై దృష్టిపెట్టాలని సూచించారు. హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో సీపీఐ నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర గీతం కంపోజ్ చేయానికి కీరవాణిని మ్యూజిక్ డైరెక్టర్‌గా పెడితే తప్పేంటని ప్రశ్నించారు. కళలకు ప్రాంతీయ భేదాలు ఉండవని.. హద్దులు గీయడం సరికాదని అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ ధ్యానం చేయడమంటే కన్యాకుమారిని కలుషితం చేయడమే అని విమర్శించారు. ఏపీ పాలిటిక్స్‌పై కూడా సీపీఐ నారాయణ స్పందించారు. ఏపీలో వైసీపీ గెలిచే అవకాశాలు లేవని జోస్యం చెప్పారు. కావాలనే విశాఖలో ప్రమాణస్వీకారం అంటూ వైసీపీ నేతలు హడావుడి చేస్తున్నారని అన్నారు. కౌంటింగ్ గురించి కూడా వైసీపీ నేతలు రెచ్చగట్టే మాటలు మాట్లాడుతున్నారని.. దాన్ని బట్టే వైసీపీ ఓడిపోతుందని తెలుస్తోందని తెలిపారు.

# తెరపైకి నయిం కేసు

- నయీం కేసును రీ-ఇన్వెస్టిగేషన్ చేసేందుకు సిద్ధమవుతున్న ప్రభుత్వం
- డైరీలోని అంశాల ద్వారా నిజాలను వెలికితీసే అవకాశం
- ఎన్నో బహిరంగ రహస్యాలు బయటపడే అవకాశం
- బీఆర్ఎస్ నేతల్లో గుబులు






హైదరాబాద్ **మన వార్త** : నయీం కేసును రీ-ఇన్వెస్టిగేషన్ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది. ఆయన డైరీలోని అంశాల ద్వారా నిజానిజాలను వెలికితీసే అవకాశం కనిపిస్తున్నది. ఎనిమిదేండ్ల క్రితం (2016లో) జరిగిన ఎన్‌కౌంటర్, దానికి కొనసాగింపుగా జరిగిన దర్యాప్తు వివరాలపై సర్కారు ఫోకస్ పెట్టనున్నట్లు సమాచారం. ఈ కేసు రీ ఇన్విస్టిగేషన్ ద్వారా స్వాధీనమైన సొమ్ము ఎంత? అప్పటి అధికార పార్టీ నేతలకు ఏమైనా చేరిందా? నయీంతో సంబంధాలున్న పోలీస్ ఆఫీసర్లు ఎవరు? పొలిటీషియన్లతో ఉన్న లింకులేంటి? ఇలాంటి అంశాలపై క్లారిటీ వచ్చే అవకాశముంది. దీంతో కొద్దిమంది పోలీసు అధికారులు, బీఆర్ఎస్ నేతల్లో గుబులు పట్టుకున్నది. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఇటీవల ఈ అంశాన్ని ప్రస్తావించారు. సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని అసెంబ్లీ వేదికగానే ప్రభుత్వానికి రిక్వెస్టు చేస్తానని చెప్పారు. దీంతో ఎనిమిదేండ్లుగా సైలెంట్‌గా ఉన్న ఈ కేసులో రానున్న రోజుల్లో కదలిక తప్పదనే సంకేతం వెలువడినట్లయింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలువురు బీఆర్ఎస్ నేతలకు నయీంతో లోపాయికారి సంబంధాలు ఉండేవని, వందల ఎకరాల భూములు వీరి అజమాయిషీలో ఉన్నాయని, బినామీల పేర్లతో వీరి స్వాధీనంలోకి వచ్చాయన్నది బహిరంగ రహస్యం.

2లో





## టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి...



హైదరాబాద్ మన వార్త : తెలంగాణలో జూన్ 3 నుంచి ప్రారంభంకానున్న పదోతరగతి సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు మే 27న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది సప్లిమెంటరీ పరీక్షలకు మొత్తం 51,237 మంది హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో 31,625 మంది బాలురు ఉండగా.. 19,612 మంది బాలికలు ఉన్నారన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 170 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను ఇప్పటికే ఆయా పాఠశాలలకు పంపామని, వెబ్‌సైట్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కృష్ణారావు తెలిపారు.ప్రకటించిన షెడ్యూలు ప్రకారం జూన్ 3 నుంచి 13 వరకు పదోతరగతి అడ్వాన్స్‌డ్ పరీక్షలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు, ప్రథమ భాషలో కాంపోజిట్ కోర్సుల పరీక్షలు ఉదయం 9.30 నుంచి 12.50 గంటల వరకు నిర్వహిస్తారు. ఇక మిగిలిన అన్ని పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించనున్నారు.ప్రారంభానికి రెండు రోజుల ముందు వరకు రూ.50 ఆలస్య రుసుం చెల్లించి దరఖాస్తులు సమర్పించవచ్చు. సప్లిమెంటరీ పరీక్షకు సంబంధించి ఒకటి నుంచి మూడు సబ్జెక్టుల వరకు దరఖాస్తు చేసుకునేవారు రూ.110, మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులకు రూ.125 ఫీజుగా చెల్లించాలి.

# తెరపైకి నయిం కేసు

నయిం ఎన్‌కౌంటర్ తర్వాత దర్యాప్తు కోసం అప్పటి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసినా.. కొన్ని కారణాలు, ఒత్తిడి మేరకు ఆశించిన స్థాయిలో ఇన్వెస్టిగేషన్ జరగలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఎవరి ఒత్తిడి ఉన్నది? దానికి కారణాలేంటి? అప్పటి అధికార పార్టీకి ఉండే ప్రయోజనాలేంటి? ఏయే లీడర్లకు ఎలాంటి సంబధాలున్నాయి? ఇవన్నీ ఆసక్తికర అంశాలు.నయిం నుంచి స్వాధీనం చేసుకున్న డైరీలోని అంశాలను ఇప్పుడు పరిశీలిస్తే లోతైన ఆధారాలు దొరుకుతాయన్నది పోలీసుల అభిప్రాయం. అప్పట్లో దర్యాప్తు చేసిన పోలీసు అధికారులు ఇప్పటివరకూ వివరాలను బహిర్గతం చేయలేదు. రాష్ట్రం మొత్తం మీద దాదాపు 200 కేసులు నయింకు వ్యతిరేకంగా నమోదయ్యాయి. సుమారు 125 మందిని పోలీసులు అప్పట్లో అరెస్టు చేశారు. నయింతో సంబంధాలున్నాయని, సెటిల్‌మెంట్ల పేరుతో భూములు ఆక్రమించారన్నది ప్రధాన ఆరోపణ. పోలీసులు సుమారు రూ. 100 కోట్ల మేర ఆస్తుల్ని సీజ్ చేసినట్లు అప్పట్లో చెప్పినా.. దానికి చాలా ఎక్కువ మొత్తంలోనే దొరికిందని, అది లెక్కల్లోకి రాకుండా పోయిందని, ఎవరి చేతుల్లోకి వెళ్లాయోననే అనుమానాలు దీర్ఘకాలంగా ఉన్నాయి. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంతకాలం ఈ కేసు విషయాన్ని ప్రస్తావించడానికి ఎవరూ సాహసం చేయలేకపోయారు. నయింకు సంబంధించిన కేసుల్లో 18 చార్జిషీట్లు కోర్టుల్లో దాఖలయ్యాయి. దాదాపు 800 మందికిపైగా సాక్షులను పోలీసులు విచారించారు. ఇందులో వంద మందికి పైగా కస్టడీలోకి తీసుకుని ప్రశ్నలవర్షం కురిపించి వివరాలను పోలీసులు రాబట్టారు. నయింతో ప్రత్యక్షంగా సంబంధాలున్న 18 మందిని అప్పట్లోనే అరెస్టు చేసి పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేశారు. నయిం ఎన్‌కౌంటర్ తర్వాత కొన్ని వారాల పాటు పోలీసు దర్యాప్తులో హడావిడి కనిపించినా.. ఆ తర్వాత చడీ చప్పుడు లేకుండా సైలెంట్ కావడం అనేక అనుమానాలకు తావిచ్చింది. ఈ కేసు గురించి ఓపెన్‌గా మాట్లాడుకోడానికి కూడా చాలా మందికి ధైర్యం చాలలేదు. అటు పోలీసులు కూడా ఈ విషయాన్ని డిస్కస్ చేయడానికి నిరాకరించారు. అప్పటి ప్రభుత్వం ఈ కేసు వివరాలు తెలిసిన కొద్దిమంది పోలీసుల్ని లూప్‌లైన్‌లోకి నెట్టేసిందినయింకు పోలీసు ఆఫీసర్లతో పాటు అప్పటి ప్రభుత్వం నుంచి ఉన్న అండదండలతో ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని భువనగిరి జిల్లాల్లో తనదైన సామ్రాజ్యాన్ని నెలకొల్పుకున్నారు. దందాలు చేయడం, సెటిల్‌మెంట్ల పేరుతో భూముల ఆక్రమణ, పేదలను బెదిరించడం... ఇలాంటి అనేక అరాచకాలకు పాల్పడ్డాడు. ఎన్‌కౌంటర్ తర్వాత పోలీసులు స్వాధీనం చేసుకున్న డైరీలోని అంశాలు బయటకు పొక్కలేదు. నయిం నుంచి స్వాధీనం చేసుకున్న వందల కోట్ల రూపాయల ఆస్తులు, భూముల పత్రాలు ఏమైపోయాయో మిస్టరీగానే ఉండిపోయింది. నయింకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా అనేక పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఎన్‌కౌంటర్ తర్వాత ఆయనతో సంబంధాలున్న అనేక మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్టేట్‌మెంట్లను రికార్డు చేశారు.ఇప్పుడు హఠాత్తుగా అచ్చంపేట ఎమ్మెల్యే నయిం కేసు రీ-ఇన్వెస్టిగేషన్ డిమాండ్‌ను తెరపైకి తేవడంతో ప్రభుత్వం ఈ దిశగా రానున్న రోజుల్లో అడుగులు వేయనున్నదనే సంకేతం వెలువడినట్లయింది. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు నయింతో సంబంధాలున్నాయని, ఈ వ్యవహారం బహిర్గతం కావాలంటే ఆ కేసును ప్రభుత్వం మరోసారి దర్యాప్తు చేయడం అవసరమని డాక్టర్ వంశీకృష్ణ ఇటీవల మీడియాతో వ్యాఖ్యానించారు.

## చైనాను చిత్తుగా ఓడించిన భారత బలగాలు




**మన వార్త** గల్వాన్ ఘర్షణ తర్వాత భారత్ - చైనా మధ్య ఉద్రిక్తలు పెరిగాయి. ఇలాంటి టైంలో ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక మిషన్ లో భాగంగా ఇరుదేశాల బలగాలు సరదాగా 'టగ్ ఆఫ్ వార్' ఆడాయి. ఆఫ్రికాలోని సూడాన్ లో మోహరించిన చైనా బలగాలతో భారత దళాలు ఈ ఆటను ఆడాయి. దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. సరదాగా సాగిన ఈ ఆటలో భారత సైనికులు సత్తా చాటారు. చైనా దళాలను ఓడించి సంతోషంతో చిందులేశారు. ఈ ఆటకు సంబంధించిన వీడియోను ఆర్మీ అధికారులు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇండియా వర్సెస్ చైనా అంటూ పోస్ట్ చేసిన ఈ వీడియో ప్రస్తుతం ట్విట్టర్ లో ట్రెండింగ్ గా మారింది. సూడాన్ లో శాంతి ఒప్పందంలో భాగంగా ఐక్యరాజ్యసమితి బలగాలను మోహరించింది. యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ ద సూడాన్ పేరుతో ఏర్పాటు చేసిన మిషన్ లో భారత్ తో పాటు చైనా బలగాలు కూడా ఉన్నాయి. శాంతి స్థాపనకు కృషి చేయడంతో పాటు మానవతా సాయం, భద్రత, మానవ హక్కుల పరిరక్షణ, ఆఫ్రికా యూనియన్ మిషన్ కు మద్దతు పలకటం వంటి కార్యక్రమాలను ఇది చేపడుతోంది.

## అంతరిక్షంలోకి భారత్ సరికొత్త 'అగ్నిబాణ్'..!



**మన వార్త** ప్రపంచ అంతరిక్ష మార్కెట్లను ఒడిసిపట్టేలా భారత్ మరో కీలక ముందడుగు వేసింది. ప్రత్యేకశ్రేణి ఉపగ్రహాలను వీలైనంత వేగంగా.. కారు చౌకగా కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు వీలుగా ప్రయోగం చేపట్టింది. చెన్నై ఐఐటీ కేంద్రంగా పనిచేసే అగ్నికుల్ సంస్థ 'అగ్నిబాణ్' పేరిట తొలిసారి సబ్-ఆర్బిటాల్ టెక్నాలజీ డెమానిస్ట్రేటర్ ప్రయోగాన్ని నిర్వహించింది. గురువారం ఉదయం 7.15 గంటల సమయంలో దీనిని ప్రయోగించినట్లు ఇస్రో ప్రకటించింది. ఇందులో తొలిసారి సెమీ క్రయోజనిక్ ఇంజిన్ లిక్విడ్ ఇంజిన్ కంట్రోల్డ్ ఫ్లైట్ నిర్వహించినట్లైంది. ఇస్రో ఛైర్మన్ సోమ్‌నాథ్ కూడా అగ్నికుల్ కాస్మోస్ సంస్థను అభినందించారు. వాస్తవానికి ఈ ప్రయోగం దాదాపు నెలన్నర క్రితమే జరగాల్సింది. కానీ, నాలుగుసార్లు వాయిదా పడింది. ఐదోసారి విజయవంతంగా పూర్తి చేసుకొంది. ఈ ప్రయోగం దాదాపు రెండు నిమిషాలపాటు సింగిల్ స్టేజ్‌లోనే జరిగింది. దీనిలో ప్రపంచంలోనే తొలిసారి తయారుచేసిన సింగిల్‌పీస్ త్రీడీ ప్రింటెడ్ సెమీ క్రయోజనిక్ ఇంజిన్‌ను అమర్చారు. దీనిపై అగ్నికుల్ కాస్మోస్‌కు పేటెంట్ ఉంది. ఇది సబ్‌కూల్డ్ ద్రవ ఆక్సిజన్ ఆధారంగా ఒక స్టేజిలోనే పనిచేసింది. ఈ వ్యవస్థను పూర్తిగా దేశీయంగానే అభివృద్ధి చేశారు. దీర్ఘ వృత్తాకార ముక్కుతో ఉన్న ఈ రాకెట్ పొడవు 6.2 మీటర్లు. దీని లోపలే ఉపగ్రహాన్ని అమర్చారు. ఈ రాకెట్‌లో తొలిసారి ఈథర్‌నెట్ ఆధారంగా పనిచేసే ఏవియానిక్స్ వ్యవస్థను వాడారు. పూర్తిగా దేశీయంగా అభివృద్ధి చేసిన ఆటోపైలెట్ కంట్రోల్ సిస్టమ్‌ను ఇందులో వినియోగించారు. ఒకవేళ ప్రయోగం అదుపుతప్పితే తక్షణమే దానిని నాశనం చేసేలా ఇస్రో అభివృద్ధి చేసిన ఫ్లైట్ టర్మినేషన్ వ్యవస్థను కూడా దీనిలో అమర్చారు. పలురకాల లాంచర్ల నుంచి ప్రయోగించేలా దీనిని నిర్మించారు. 300 కిలోలలోపు బరువున్న ఉపగ్రహ ప్రయోగాలకు వెంటనే అవకాశాలు దొరకవు. ఇలాంటి వాటి కోసం అగ్నికుల్ నిర్మించిన రాకెట్ సరిపోతుందని భావిస్తున్నారు.

## గ్రూప్-1 ప్రిలిమ్స్ వాయిదా వేయాలి...



**-ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

హైదరాబాద్ **మన వార్త** : జూన్ 9న జరుగబోయే గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను వాయిదా వేయాలని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. అదే రోజున ఇంటెలిజెన్స్ బ్యూరో పరీక్ష కూడా ఉందన్నారు. చాలా మంది నిరుద్యోగులు ఐబీ పరీక్ష రాస్తారని, ఎన్నికల వల్ల ప్రభుత్వ ఉద్యోగులు గ్రూప్-1 సన్నద్ధం కాలేదన్నారు. ఈ నేపథ్యంలో పరీక్ష వాయిదా వేసి నెల రోజులు సమయం ఇస్తే బాగా ప్రిపేర్ అవుతారని చెప్పారు. కాగా, గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను జూన్ 9వ తేదీ నే నిర్వహించడానికి టీజీపీఎస్సీ ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నది. జూన్ ఒకటో తేదీ మధ్యాహ్నం నుంచి హాల్ టికెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని, అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని టీజీపీఎస్సీ పేర్కొంది. జూన్ 9న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష జరుగనున్న విషయం తెలిసిందే. పరీక్ష కోసం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. రాష్ట్రంలోని 563 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 16 వరకు దరఖాస్తులు స్వీకరించారు. జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహిస్తున్నది. జూన్ ఒకటి నుంచి టీజీసీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని పేర్కొంది.

## మరోసారి కిమ్ కవ్వింపు చర్యలు



**మన వార్త** ఉత్తర కొరియా మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడింది. జపాన్ సముద్రం మీదుగా ఏకంగా 10 బాలిస్టిక్ క్షిపణులను గురువారం ప్రయోగించింది. దక్షిణ కొరియా, జపాన్ సైన్యాలు ఈ విషయాన్ని ధ్రువీకరించాయి. అంతేగాక ఈ చర్యలను తీవ్రంగా ఖండించాయి. ఉత్తర కొరియా తన తూర్పు సముద్రం వైపు స్వల్ప-శ్రేణి బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిందని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ తెలిపారు.10 స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణులను గుర్తించామని, వీటి పరిధి సుమారు 350కిలోమీటర్లు ఉంటుందని వెల్లడించారు. ఈ క్రమంలో పసిఫిక్ మహాసముద్రంలో నిఘాను మరింత పెంచినట్టు తెలిపారు. ఈ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని పంచుకోవాలని జపాన్, అమెరికాలకు విజ్ఞప్తి చేశారు. నార్త్ కొరియా కవ్వింపు చర్యల నేపథ్యంలో జపాన్ తీర రక్షక దళం ఓ సముద్ర భద్రత సలహాను జారీ చేసింది. నౌకలు ఏవైనా పడిపోయిన వస్తువులను కనుగొంటే జాగ్రత్త వహించాలని కోరింది. జపాన్ కు వచ్చే నౌకలను సోదాలు చేయనున్నట్టు తెలిపింది. జపాన్‌కు చెందిన ప్రత్యేక ఆర్థిక మండలి వెలుపలి జలాల్లో ఈ క్షిపణులు పడిపోయాయని, భావిస్తున్నామని, నష్టానికి సంబంధించిన నివేదికలు ఏమీ లేవని జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా తెలిపారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను ఉల్లంఘించేలా చేస్తున్న ప్రయోగాలను ఖండిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇటీవల ఉత్తర కొరియా చేపట్టిన నిఘా ఉపగ్రహ ప్రయోగం విఫలమైంది. ఈ నేపథ్యంలోనే మరోసారి బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించడం గమనార్హం. అంతకుముందు రోజు దక్షిణ కొరియా దృష్టిని మరల్చడానికి ఆ దేశ సరిహద్దుల్లో చెత్తతో నిండిన బెలూన్‌లను పంపించింది. దాదాపు 260 ఉత్తర కొరియా బెలూన్లు దేశంలోని వివిధ ప్రాంతాల్లో పడిపోయినట్లు సౌత్ కొరియా సైన్యం తెలిపింది. ఉత్తర కొరియా నుంచి ఎగురుతున్న వస్తువులను తాకొద్దని, వాటిని గుర్తించిన తర్వాత మిలిటరీకి లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని పౌరులకు సూచించింది.

## బీహార్‌లో విద్యార్థులకు వడదెబ్బ




పాట్నా **మన వార్త** : బీహార్‌లో బుధవారం సుమారు 100 మంది వివిధ పాఠశాలల విద్యార్థులు వడదెబ్బకు గురయ్యారు. పాఠశాలల ఆవరణలోనే సొమ్మసిల్లి పడిపోయారు. షేక్‌పురా జిల్లాలోని ఒక ప్రభుత్వ పాఠశాలలో ఎండదెబ్బకు 50 మందికి పైగా విద్యార్థులు సొమ్మసిల్లి పడిపోయినట్లు సమాచారం. దీంతో చిన్నారులకు చికిత్స కోసం షేక్‌పురాలోని సదర్ హాస్పిటల్‌కి తరలించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సదర్ ఆసుపత్రి వైద్యులు రజనీకాంత్ కుమార్ తెలిపారు. షేక్‌పురా జిల్లాలోనే కాదు.. పలు జిల్లాల్లోని పాఠశాలల్లోని విద్యార్థులు ఎండవేడిమికి తట్టుకోలేక సొమ్మసిల్లి పడిపోయారు. మన్‌కుల్ జిల్లాలోని మిడిల్ స్కూల్‌లో బుధవారం ఉదయం ఆరేడుగురు విద్యార్థులు కళ్లుతిరిగి పడిపోయారు. ఈ ఘటనపై ఆ స్కూల్ హెడ్ మాస్టర్ సురేస్ ప్రసాద్ మాట్లాడుతూ.. 'ఈరోజు ఉదయం స్కూల్లో ప్రార్థనలు జరుగుతున్న సమయంలో విద్యార్థులు స్పృహతప్పి పడిపోయారు. వీరికి ప్రథమ చికిత్స అందించేందుకు ప్రయత్నించాము. ఎండలకు చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు' అని ఆయన అన్నారు. మరో జిల్లా అయిన బెగుసరారులోని మతిహాని మిడిల్ స్కూల్‌లో ఆరుగురు విద్యార్థులు స్పృహతప్పి పడిపోయారు. వీరిని ప్రాథమిక చికిత్సా కేంద్రానికి తరలించారు. బీహార్‌లో ఈ నెల 15 వరకూ మాత్రమే వేసవి సెలువులు ఇచ్చారు. తరువాత నుంచి స్కూల్ పున:ప్రారంభమాయ్యాయి. బుధవారం బీహార్‌లో అనేక ప్రాంతాల్లో 45 డిగ్రీల సెల్సియన్ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు సమాచారం. దీంతో అనేక మంది విద్యార్థులు కళ్ళు తిరిగిపడిపోవడం, వడదెబ్బకు గురికావడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనల నేపథ్యంలో బీహార్‌లోని నితీష్‌కుమార్ ప్రభుత్వంపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఈ నెల 30 నుంచి జూన్ 8 వరకూ అన్ని విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది.

## కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు



మేన వార్త కరళ:దేశ ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు వినిపించింది. దేశ వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు జీవనాడి అయిన నైరుతి రుతుపవనాలు దేశ ప్రధాన భూభాగంలోకి ప్రవేశించినట్లు తెలిపింది. ఇవి గురువారం ఉదయం కేరళను తాకాయని ఐఎండీ అధికారికంగా వెల్లడించింది. లక్షద్వీప్, కేరళలోని కొన్ని ప్రాంతాలకు రుతువవనాలు విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఇప్పటికే వాతావరణ శాఖ అంచనా వేసింది. రాబోయే మూడు లేదా నాలుగు రోజుల్లో రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్లోకి ప్రవేశించే అవకాశం ఉందని తెలిపింది. గత కొన్ని రోజులుగా పలు రాష్ట్రాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్న వేళ.. ఈ కబురు ప్రజలకు ఊరట కల్పించినట్లయ్యింది. కాగా నైరుతి రుతుపవనాలు కేరళ సహా ఈశాన్య రాష్ట్రాల్లోకి ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ రుతుపవనాల ప్రభావంతో నాలుగైదు రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు కేరళలో వర్షాలు దంచికొడుతున్నాయి. పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం..



**జమ్మికుంట, మే 31( మన వార్త ప్రతినిధి):**
మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు.జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన తాటికొండ రాజ మొగిళి గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు మృతుడి కుటుంబానికి పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా 6000 రూపాయల ఆర్థిక సాయం శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో నిరుపేద కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు తన వంతు సహాయం చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలో గతంలో మాదిరిగానే గ్రామ అభివృద్ధికి దోహదపడుతానని పిఎంకె ఫౌండేషన్ ద్వారా ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు తాను ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నానని భరోసా ఇచ్చారు. దీంతోపాటుగా గ్రామస్తుల సహకారం ప్రజల అండదండలతో మరిన్ని సేవలు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్, గిరవేన రాజయ్య యాదవ్, గిరవేన బిక్షపతి యాదవ్, కొల్లూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

# సఫిల్ గూడ లో పట్టాలు తప్పిన రైలు...

**మల్కాజ్గిరి జిల్లా మే 31 (మన వార్త ప్రతినిధి: అంతోని)**
మల్కాజ్గిరి జిల్లా సఫిల్గుడా వద్ద శుక్రవారం గూడ్స్ రైలు పట్టాలు తప్పింది కాజీపేట నుంచి సనత్ నగర్ వైపు బొగ్గుతో వస్తుండగా 4 భోగీలు పట్టాలు తప్పయి సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది అక్కడికి చేరుకొని యుద్ధ ప్రాతిప దికన రాకులను మరమ్మత్తు చేశారు మరమత్తుల కారణంగా ఇతర రైలు రాకపోకలపై ప్రభావం చూపించే అవకాశం ఉంది.



# హనుమాన్ భక్తులకు పండ్లు, మినరల్ వాటర్ పంపిణీ




**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**వేములవాడ మే 31 ( మన వార్త ప్రతినిధి )**
హనుమాన్ జయంతిని పురస్కరించుకుని సుదూర ప్రాంతాల నుండి కొండగట్టు స్వయంభూ హనుమాన్ దర్శనానికి పాదయాత్రగా వెళ్ళే భక్తులకు 3 రోజుల దాతలు అందించిన సహకారంతో అరటిపండ్లు, చల్లని మినరల్ వాటర్ అందించనున్నట్లు, నిన్నటి రోజున ప్రారంభమైన ఈ కార్యక్రమం రేపటితో అనగా శనివారంతో ముగుస్తుందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, సిన్నన్ ముబారిక్, పొలాస రాజేందర్, పసూల శ్రీనివాస్, తోట రాజు, నామాల పొచెట్టి, గుండన్నపల్లి సర్పంచ్ కొప్పుల స్వామి, జువ్వాడి రాజశేఖర్ రావు, ఎస్.కె. అహ్మద్, మల్లేశం, ఐలవేని జితేందర్, నిమ్మ గణేష్, కొండ శేఖర్, నందగిరి రాజేంద్ర శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికుల సమ్మెతో

# నిలిచిపోయిన పారిశుద్ధ పనులు...



**గంభీరావుపేట, మే 31 (మన వార్త ప్రతినిధి)**
గంభీరావుపేట మండల కేంద్రంలో డ్రైనేజీలు చెత్తాచెదారంతో మరియు చెట్లతో నిండిపోయాయి మురికి నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయి ప్రజలు ఆనరోగ్యం బారిన పడుతున్నరు ఎన్నిసార్లు పంచాయతీ ఈవో స్పెషల్ ఆఫీసర్ కు ప్రజలు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు, పారిశుద్ధ కార్మికులను అడుగగా మాకు గత నాలుగు నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదని ఎన్నిసార్లు అధికారులకు విలవించుకున్న పట్టించుకోవడంలేదని పాక్షిత కార్మికులు మాట్లాడుతూ మీ ఇష్టం ఉంటే పని చేయమని పై అధికారులు ఒత్తిడి చేస్తున్నారని అందువలన పారిశుద్ధ కార్మికులుకూడా పట్టించుకోవడంలేదని పారిశుద్ధ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈవోపీయాడిని జీతాలు అడగగా గ్రామపంచాయతీలో డబ్బులు లేవని వచ్చినంక మీ జీతాలు చెల్లిస్తామని చెప్తున్నారని పేర్కొన్నారు, ఇప్పుడు మాకు తినడానికి కూడా తిండి లేక మా కుటుంబ సభ్యుల%శీ% ఇబ్బంది పడుతున్నామని, పేరుకు మాత్రమే స్పెషల్ ఆఫీసర్ మరియు ఈవో సిబ్బంది ఉన్నారని వారు వచ్చి ఓన్లీ ఆఫీసులో కూర్చుని నెల నెలజీతాలుతీసుకుంటున్నారని ప్రజలకు మాత్రం పనులు ఏం చేయడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నిర్మల్ హై స్కూల్ 2013-2014 పదో తరగతి పూర్వ విద్యార్థుల

# ఆత్మీయ సమ్మేళనం..




**వేములవాడ, మే 31 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ మున్సిపల్ నాంపల్లి గ్రామ నిర్మల్ హై స్కూల్ (శాంతినగర్) శుక్రవారం రోజున 2013-2014 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరు మరియు చదువు చెప్పిన గురువులను చూడగానే బావోద్వేకానికి లోనయ్యారు 10 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం. అలాగే చదువుకున్న రోజులను గుర్తు చేసుకొంటూ చాలా సంతోషంగా ఉందని అన్నారు.పూర్వ విద్యార్థులకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ 10సంవత్సరాల తరవాత మమ్మల్ని గుర్తు ఉంచుకొని ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలియచేసారు.అనంతరం గురువులను సన్మానించి ఈ కార్యక్రమానికి విచ్చేసినందుకు ధన్యవాదాలు తెలియచేసారు.

# విత్తనాలు కొనేముందు రైతులు జాగ్రత్త తీసుకోవాలి..



**-ఏఇఓ తిరుపతి...**

**జమ్మికుంట, మే 31( మన వార్త ప్రతినిధి):**
అసలైన విత్తనాలు కొని అధిక లాభాలు పొందాలని,విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్త తీసుకోవాలని వ్యవసాయ అధికారి తిరుపతి రైతులకు సూచించారు.జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో వ్యవసాయ అధికారులు విత్తనాలు కొనుగోలు గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి తిరుపతి మాట్లాడుతూ రైతులందరూ వర్షాకాలం లో పంటలు వేసుకోవడానికి దుక్కి దున్ని సదును చేసుకొని విత్తనాల కొరకు ఎదురుచూస్తూ ఉంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నకిలీ విత్తనాల బెడద ఎక్కువగా ఉండటం వల్ల రైతుకు మోసపోకుండా మంచి విత్తనాలను కొనుగోలు చేసి మంచి పంటను మీరు పొందాలని చెప్పారు. ప్రస్తుతం మార్కెట్లో మంచి విత్తనాలతో పాటు నకిలీ విత్తనాల బెడద ఎక్కువగా ఉన్నందున రైతులు మోసపోకుండా నాణ్యమైన పత్తి విత్తనాలను, వరి విత్తనాలను ఎంచుకొని మీ వంట పొలాల్లో నాటుకోవాలని సూచించారు.విత్తనాల కొనుగోలు అధికృత డీలర్( లైసెన్స్) షాపులలో మాత్రమే కొనుగోలు చేయాలి అనధికార వ్యక్తుల నుంచి విత్తనాలను కొనుగోలు చేయరాదు.మార్కెట్లో విత్తనాలను ఖరీదు చేసేటప్పుడు కచ్చితంగా బిల్లు తీసుకోవాలని ఎక్కడైనా తక్కువ ధరకు వస్తున్నాయని ఆశపడి నకిలీ విత్తనాలను తీసుకుంటే ఆ తర్వాత భారీగా నష్టపోతారని అలాంటి నష్టం మీకు వాటిల్లకుండా ఉండాలంటే నాణ్యమైన విత్తనాలను ఎంచుకొని తీసుకోవాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసినబిల్లుపై రైతు సంతకం మరొక డీలర్ సంతకం తప్పనిసరిగా చేయాలి, పంటకాలం ముగిసే వరకు విత్తన ప్యాకెట్ మరియు రసీదు దాసిపెట్టుకోవాలి, విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు విత్తన ప్యాకెట్ పై గరిష్ట చిల్లర ధర కు మించి కొనుగోలు చేయరాదు, విత్తనం ఎన్నుకునేటప్పుడు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు సలహాలు తీసుకోవాలి,ఎవరైనా ఎక్కడైనా నకిలీ విత్తనాలు మీకు ఇవ్వాలని చూసిన మీ దృష్టికి వచ్చిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో కానీ, సంబంధిత పోలీసు అధికారులకు కానీ, లేదా వ్యవసాయ అధికారులకు కానీ సమాచారం అందించాలని కోరారు. సూచనలు పాటించి నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి మంచి రాబడులను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఫోన్ ట్యాపరింగ్ పై కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిని విమర్శిస్తున్న బిజెపి..



**-ఇందిరా పార్క్ వద్ద బిజెపి నిరసన...**

**మల్కాజ్గిరి జిల్లా మే 31 (మన వార్త ప్రతినిధి: అంతోని)**
మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ ఎస్సీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ పద్మిని మాట్లాడుతూ. తెలంగాణలో ట్యాపరింగ్ పై కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి విమర్శిస్తూ హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద బిజెపి నిరసనకు దిగారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు మరియు ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కే లక్ష్మణ్, పొంగులేటి సుధాకర్ రెడ్డి, అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ , మాజీ మంత్రిలు విజయ రామారావు, పెద్దిరెడ్డి బిజెపి భువనగిరి లోక్ సభ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, చేవెళ్ల లోక్ సభ బిజెపి అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డి,పెద్దపల్లి లోక్ సభ బిజెపి అభ్యర్థి శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు,ఎక్స్ ఎమ్మెల్సీ రామచంద్ర, రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## చెక్కపల్లిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం..



**వేములవాడ, మే 31 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో లయ క్లబ్ వారి 30 వార్షికోత్సవం పునస్కరించుకొని వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రామీణ స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ టోర్నమెంట్ ను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు మరణించిన సీనియర్ క్రీడాకారుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం క్రీడాకారులతో కలిసి సరదాగా కబడ్డీ ఆడారు. వారు మాట్లాడుతూ లయ క్లబ్ వారికి 30వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తి ముఖ్యం, క్రీడాస్ఫూర్తితో ఆడిన వారే భవిష్యత్‌లో రాణిస్తారని అన్నారు.రానున్న రోజుల్లో మన ప్రాంతాల్లో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించడానికి నా నా వంతు పాత్ర పోషిస్తానన్నారు.. క్రీడాకారులకు ప్రభుత్వం తరపున తగిన ప్రోత్సాహం లభించేలా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామన్నారు వేములవాడ లో త్వరలోనే మినీ స్టేడియం క్రీడాకారులకు అందుబాటులోకి రానుందని అన్నారు క్రీడాకారులకు తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు నిర్వాహకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన కుటుంబాలలో వెలుగులు నింపాలి.




**జమ్మికుంట, మే 31(మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట సమైఖ్య ఆంధ్రుల పాలనలో తెలంగాణకు అన్యాయం చేశారని,నీళ్లు , నిధులు నియామకాలు పై సుదీర్ఘ పోరాటం చేసి స్వరాష్ట్ర తెలంగాణ సాధన కోసం ఆంధ్ర పాలకులతో పోరాడి ఆత్మ బలిదానాలు చేసుకొని అసువులు బాసిన తెలంగాణ అమర వీరుల కుటుంబాలకు అండగా నిలిచి వారికి ఆదుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ సాధనలో సుమారు 1200 మంది బలిదానాలు చేసినప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు గడిచిన వారి కుటుంబాలకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆరోపించారు.జూన్ రెండున జరిగే దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ అధికారిక లోగోను మార్చడమే కాకుండా తెలంగాణ కోసం ప్రాణాలర్పించి అసువులు బాసిన కుటుంబాలకు అండగా నిలిచి ఒక్కొక్క కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా, ఒక పక్క ఇల్లు ,అమరులైన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పించి చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.తెంగాణ ఉద్యమంలో వీర పోరాటం చేసి పోలీస్ కేసులు అయి నేటికీ కోర్టులో చుట్టూ తిరుగుతున్న ఉద్యమకారులందరికీ కూడా ప్రభుత్వం ఆదుకుంటూ నెలకు 20వేల పింఛన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రైతులకు అవసరమైన మేర ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి..



**-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**వేములవాడ, మే 31 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
జిల్లాలోని రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత విత్తన, ఎరువుల దుకాణ దారులు, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వేములవాడ టౌన్ లో గల మన గ్రోమోర్ సెంటర్, శ్రీ లక్ష్మి ఎరువుల విత్తనాలు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, విక్రయాల నిర్వహణను, రిజిస్టర్ లను ,స్టాక్ వివరాలు కలెక్టర్ పరిశీలించారు.

## 'గం..గం..గణేశా' టాక్ ఎలా ఉందంటే?



**మన వార్త** ఆనంద్ దేవరకొండ హీరోగా దర్శకుడు ఉదయ్ బొమ్మిశెట్టి తెరకెక్కించిన సినిమా 'గం.. గం.. గణేశా'. హై-లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మించిన ఈ చిత్రంలో ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక హీరోయిన్స్. ఈ చిత్రం నేడు (మే 31) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'బేబీ' సినిమా హిట్ కొట్టడంతో.. 'గం.. గం.. గణేశా'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే పలు చోట్ల షో పడిపోయింది. సినిమా చూసిన ప్రేక్షకుల సోషల్ మీడియా వేదికగా తమ తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు. 'గం.. గం.. గణేశా'కు సోషల్ మీడియాలో మంచి స్పందన వస్తోంది. ఎక్స్‌లో ఎక్కువగా పాజిటివ్ రివ్యూస్ వస్తున్నాయి. కామెడీ బాగా వర్కౌట్ అయిందని ప్రేక్షకులు కామెంట్ చేస్తున్నారు. ఆనంద్ దేవరకొండ ఖాతాలో మరో హిట్ పడిందని అంటున్నారు. 'యూకే రివ్యూలు బాగున్నాయి. ఆనంద్ ఖాతాలో మరో హిట్', 'ఫన్నీ క్రైమ్ కామెడీ చిత్రం. కామెడీ అద్భుతంగా వర్కౌట్ అయింది. వెన్నెల కిషోర్ ట్రాక్ బాగుంది', 'ఒక కంప్లీట్ ఫన్ ఎంటర్టైనర్. ఆనంద్ అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నాడు', 'కమర్షియల్ థ్రిల్లర్ ప్యాకేజీ' అంటూ ట్వీట్స్ చేస్తున్నారు.

## భిన్న కథతో లక్కీ భాస్కర్



**మన వార్త** భిన్న కథతో లక్కీ భాస్కర్‌దుల్కర్ సల్మాన్ నటిస్తున్న తాజా చిత్రం 'లక్కీ భాస్కర్'. సాధారణ మనిషికి చెందిన అసాధారణ కథతో ప్రేక్షకులను అలరించడానికి ఆయన సిద్ధం అవుతున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని అధికారికంగా ప్రకటించారు నిర్మాతలు. 'తొలిప్రేమ, సార్/వాతి' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల రచయిత-దర్శకుడు వెంకీ అట్లూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోన్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తోంది. 1980- 1990 పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో ఈ చిత్రం తెరకెక్కుతోంది. నాటి బొంబాయి(ముంబై) నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోందని మేకర్స్ తెలిపారు. సాధారణ బ్యాంకు క్యాషియర్ లక్కీ భాస్కర్ ఆసక్తికరమైన, అసాధారణమైన జీవిత ప్రయాణాన్ని ఈ సినిమా వివరిస్తుంది. షూటింగ్ చివరి దశకు చేరుకున్న ఈ చిత్రాన్ని తెలుగు, మలయాళం, హిందీ, తమిళ భాషలలో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో థియేటర్లలో విడుదల చేయనున్నారు. దుల్కర్ సల్మాన్, మీనాక్షి చౌదరి జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి సమర్పణ: శ్రీకర స్టూడియోస్, నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య, రచన, దర్శకత్వం: వెంకీ అట్లూరి, సంగీతం: జీవీ ప్రకాష్ కుమార్, ఛాయాగ్రాహకుడు: నిమిష్ రవి, కూర్పు: నవీన్ నూలి.

### తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నాయకుడు పర్స సత్యనారాయణ


## శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న సిద్దెల రవి..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 31 (మన వార్త ప్రతినిధి పాల్గుణ )

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నాయకుడు, కార్మికోద్యమ నిర్మాత, త్యాగశీలి, అమరులు కామ్రేడ్ పర్సా సత్యనారాయణ శతజయంతి ఉత్సవాలు స్థానిక కొత్తగూడెం క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సభలో పాల్గొన్ని ఆ మహనీయునికి జోహర్లు అర్పించి ఆ మహనీయుని ఆశయ సాధనకు కొత్తగూడెం ప్రాంతంలో సమరశీల పోరాటాలకు నాయకత్వం వహించిన భారత విద్యార్థి ఫెడరేషన్ మాజీ నాయకులు , సిద్దెల రవి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి సేవలు వెలకట్టలేని అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత మరియు గురుకులం లెక్చరర్ సిద్దెల రవి, ప్రముఖ ప్రజా గాయకుడు శ్రీధర్ రాజు పలు ప్రజాసంఘాల నాయకులు వీర్ల రమేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిజం చెబుతున్నా ఆ రోజు చాలా భయపడ్డా:..



**మన వార్త** వెస్టిండీస్, యూఎస్ వేదికలుగా మరో మూడు రోజుల్లో టీ20 ప్రపంచకప్ 2024 ఆరంభం కానుంది. జూన్ 2న ప్రపంచకప్ ఆరంభం కానుండగా.. జూన్ 5న భారత్ తన తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌ను ఢీకొట్టనుంది. మెగా టోర్నీ కోసం ఇప్పటికే భారత జట్టు న్యూయార్క్ చేరుకొని ప్రాక్టీస్ చేస్తోంది. ఐపీఎల్ 2024లో భారీగా పరుగులు చేసి మంచి ఫామ్‌లో ఉన్న స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రపంచకప్‌లో విరాట్ చెలరేగుతాడని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. టీ20 ప్రపంచకప్ 2024 నేపథ్యంలో తాను తొలిసారి ప్రపంచకప్ ఆడినప్పటి సంగతులను తాజాగా ఓ ఇంటర్వ్యూలో విరాట్ కోహ్లీ గుర్తు చేసుకున్నాడు. 2011 వన్డే ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్‌తో ఆడిన మ్యాచ్ తనకు మొదటిదని, ఆ రోజు చాలా భయపడ్డా అని తెలిపాడు. 'ఢాకా వేదికగా బంగ్లాదేశ్‌తో నా తొలి ప్రపంచకప్ మ్యాచ్ ఆడా. ఆ సమయంలో చాలా భయపడ్డా. నిజమే చెబుతున్నా. చాలా ఆందోళనకు గురయ్యా. ఎందుకంటే.. ద్వైపాక్షిక సిరీసుల్లో ఆడటం వేరు, ప్రపంచకప్‌లో ఆడడం వేరు' అని విరాట్ చెప్పాడు. ఆ మ్యాచ్‌లో కోహ్లీ 83 బంతుల్లో సెంచరీ చేశాడు. '2011 వన్డే ప్రపంచకప్‌లో జట్టులో నేనే చిన్న వయసు క్రికెటర్‌ను. సచిన్, సెహ్వాగ్, జహీర్, హర్భజన్, ధోనీ, గంభీర్ లాంటి గొప్ప ఆటగాళ్లతో కలిసి ఆడే అవకాశం రావడం అద్భుతం. మ్యాచ్‌కు ముందు రోజు కూడా నేను చాలా ఆందోళనగానే ఉన్నా. అవన్నీ మంచి శకునాలే. ఎందుకంటే ఆ పరిస్థితుల్లో నాణ్యమైన ఆటతీరు ప్రదర్శిస్తే జట్టుకు చాలా ఉపయోగంగా ఉంటుంది. అందుకోసం మానసికంగా, శారీరకంగా సిద్ధమయ్యా. నా ప్రణాళికలను అమలు చేసేందుకు ఆ ఆందోళన సాయపడిందని అనుకుంటా' అని విరాట్ కోహ్లీ పేర్కొన్నాడు.

# కాజల్ కీలక వ్యాఖ్యలు



**మన వార్త** కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా "సత్యభామ". నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. జూన్ 7న "సత్యభామ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు ఈ సినిమా ప్రెస్ మీట్ హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ.. "సత్యభామ" సినిమాతో నా కెరీర్ లో కొత్త ప్రయత్నం చేశా. ఇలాంటి క్యారెక్టర్, మూవీ చేయడం ఇదే తొలిసారి. ఈ సినిమా కథ వినగానే నచ్చింది కొత్తగా అనిపించింది అందుకే సినిమా చేసేందుకు ముందుకు వచ్చా. నేను ఇలాంటి కథల్లో, క్యారెక్టర్స్ లో నటించాలి అనేది మైండ్ లో పెట్టుకోలేదు. మంచి కంటెంట్ ఉంటే ఏ జానర్ అయినా చేస్తాను. "సత్యభామ" కంటే ముందు ఫిమేల్ ఓరియెంటెడ్ మూవీస్ కోసం ఆఫర్స్ చాలా వచ్చాయి. అయితే నేను ఆ మూవీస్ చేసేంత కాన్ఫిడెంట్ గా ఉన్నప్పుడు ఒప్పుకోవాలని అనుకున్నా. లేడీ ఓరియెంటెడ్ మూవీస్ చేస్తున్నప్పుడు నా మీద ప్రెజర్ ఉంది అనుకోవడం కంటే రెస్పాన్సిబిలిటీ ఉందని అనుకుంటా. ఈ సినిమాలో చాలా కొత్త ఎమోషన్స్ ఉన్నాయి. ఫస్ట్ టైమ్ నా కెరీర్ లో యాక్షన్, భారీ స్టంట్స్ చేశాను. వాటి కోసం చాలా కష్టపడ్డాను. "సత్యభామ" నా సెకండ్ ఇన్నింగ్స్ కాదు నా కెరీర్ మరో కొత్త దిశలో వెళ్తుందని అనుకోవచ్చు. యాక్టింగ్ నా ప్యాషన్ అందుకే నా పర్సనల్ లైఫ్ లోకి వెళ్లిన తర్వాత మళ్లీ సినిమాల్లోకి వచ్చాను. ఈ సినిమాలో నా క్యారెక్టర్ పర్సనల్ లైఫ్, ప్రొఫెషనల్ లైఫ్ రెండూ బ్యాలెన్స్ చేస్తూ ఉంటుంది. ఈ సినిమా మేకింగ్ టైమ్ లో ఓ పెద్ద పోలీస్ ఆఫీసర్ ను కలిసినప్పుడు ఆయన నేడు క్రిమినల్స్ గేమింగ్, వర్చువల్ రియాలిటీ వంటి టెక్నాలజీ ద్వారా క్రైమ్స్ ఎలా చేస్తున్నారో వివరించారు.

# జేమ్స్‌బాండ్ ఇన్ కుప్పం



**మన వార్త** జేమ్స్‌బాండ్ ఇన్ కుప్పంహీరో సుధీర్ బాబు నటించిన తాజా మూవీ 'హరోం హర'. ఎస్ఎస్‌సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌కి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేసిన మేకర్స్, సూపర్ స్టార్ కృష్ణ జయంతి (మే 31) సందర్భంగా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. మహేష్ బాబు సోషల్ మీడియా వేదికగా ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ట్రైలర్ గురించి మహేష్ బాబు సోషల్ మీడియా ద్వారా మాట్లాడుతూ,'హరోం హర స్క్రీన్ పైకి ఏం తీసుకువస్తుందో చూడాలని ఎదురు చూస్తున్నాను! ట్రైలర్ ఆసక్తికరంగా ఉంది! సుధీర్‌బాబు, టీమ్‌కు శుభాకాంక్షలు' అని తెలియజేశారు. డైరెక్టర్స్ అనిల్ రావిపూడి, సంపత్ నంది ముఖ్య అతిథులుగా హాజరైన ట్రైలర్ లాంచ్ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ,'కృష్ణ జయంతి సందర్భంగా ట్రైలర్ లాంచ్ కావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా చాలా స్పెషల్. తెలుగు, ఇండియన్ సినిమాలో హరోం హర లాంటి బ్యాక్‌డ్రాప్ ఉన్న సినిమా రాలేదని అనుకుంటున్నాను. ఇందులో సుబ్రహ్మణ్యం గన్ స్మిత్. ఇలాంటి క్యారెక్టర్‌తో ఏ సినిమా రాలేదు. క్యారెక్టర్ పెరిగేకొద్ది రకరకాల గన్స్, ల్యాండ్ మైన్స్, రాకెట్ లాంచర్స్.. ఇలా చాలా చాలా తయారు చేస్తాడు. సింగిల్ లైన్‌లో చెప్పాలంటే జేమ్స్ బాండ్ ఇన్ కుప్పం. లేదా రాంబో ఇన్ కుప్పం అనొచ్చు. మన పక్కింటి కుర్రాడికి గన్ తయారుచేసే నాలెడ్జ్ ఉంటే అతను ఎలా తయారు చేస్తాడనే తరహాలో చాలా ఆసక్తి కరంగా ఉంటుంది. మ్యూజిక్, డైలాగ్స్‌కి మ్యాచ్ అయ్యేలానే వెపన్స్ వుంటాయి. దీనిపై మేకింగ్ వీడియోని కూడా విడుదల చేయబోతున్నాం.

# దాయాది జట్టుకు బిగ్ షాక్



**మన వార్త** మరికొద్ది రోజుల్లో టి20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. దీనికంటే ముందే పాకిస్తాన్ జట్టు ఆ దేశ ఆర్మీతో ట్రైనింగ్ తీసుకుంది. ఈసారి ఎలాగైనా కప్ సాధించాలనే తలంపుతో ఉంది. ఈ క్రమంలో ఆ జట్టు న్యూజిలాండ్ తో జరిగిన సిరీస్ లో అంతంతమాత్రంగానే ఆడింది. పైగా న్యూజిలాండ్ తన "బీ టీం" తో పాకిస్థాన్ లో పర్యటించింది. అయినప్పటికీ చుక్కలు చూసింది. స్వదేశంలో అంతగా కలిసి రాకపోవడంతో.. పాకిస్తాన్ ప్రస్తుతం ఇంగ్లాండ్ దేశంలో పర్యటిస్తోంది .. నాలుగు టి20 మ్యాచ్ల సిరీస్ ఆడుతోంది. వర్షం వల్ల రెండు మ్యాచ్లు తుడిచిపెట్టుకుపోగా.. మరో రెండు మ్యాచ్ లలో ఇంగ్లాండ్ విజయం సాధించి.. దర్జాగా సిరీస్ పట్టేసుకుంది. అంతేకాదు టీ 20 వరల్డ్ కప్ ముందు అపరిమితమైన ఆత్మవిశ్వాసాన్ని ప్రోది చేసుకుంది. ఓవల్ వేదికగా ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన నాలుగో టి20 మ్యాచ్ లో పాకిస్తాన్ ఓడిపోయింది. 7 వికెట్ల తేడాతో ఆతిథ్య జట్టు ముందు తలవంచింది. పాకిస్తాన్ బ్యాటర్లు పెద్దగా రాణించకపోవడంతో ఇంగ్లాండ్ జట్టు లక్ష్య చేదన విషయంలో పెద్దగా ఇబ్బంది పడాల్సిన అవసరం లేకుండా పోయింది. ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ జట్టు 19.5 ఓవర్లలో 157 రన్స్ కు ఆల్ అవుట్ అయింది. ఉస్మాన్ ఖాన్ 38, బాబర్ అజామ్ 36 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచారు.. ఈ మ్యాచ్ లో పాకిస్తాన్ జట్టుకు మెరుగైన ఆరంభం లభించింది. పవర్ ప్లే లో వికెట్ మాత్రమే నష్టపోయి 59 పరుగులు చేసింది. అయితే ఇదే జోరును చివరి వరకు పాకిస్తాన్ కొనసాగించలేకపోయింది. క్రమంగా వికెట్లు కోల్పోవడంతో అది జట్టు స్కోరుపై తీవ్ర ప్రభావం చూపించింది. పాకిస్తాన్ జట్టులో నలుగురు ఆటగాళ్లు గోల్డెన్ డక్ గా వెనుతిరిగారంటే.. ఇంగ్లాండ్ బౌలింగ్ ఏ విధంగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. ఇంగ్లాండ్ బౌలర్లలో లివింగ్ స్టోన్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఆర్చర్, జోర్డాన్, మోయిన్ అలీ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం ఈ లక్ష్యాన్ని ఇంగ్లాండ్ కేవలం 15.3 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి చేదించింది.

# బ్యాటర్లు, బౌలర్లు రాణిస్తేనే..



**మన వార్త** అమెరికా, వెస్టిండీస్ వేదికగా జరిగే టి20 ప్రపంచకప్ గ్రూప్-ఎ నుంచి టీమిండియా ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. ఈ గ్రూప్‌లో ఉన్న బలమైన మరో జట్టు ఏదైనా ఉందంటే అది పాకిస్తాన్ ఒక్కటి మాత్రమే. గ్రూప్-ఎలో భారత్, పాకిస్తాన్‌తోపాటు కెనడా, ఐర్లాండ్, ఆతిథ్య అమెరికా జట్లు ఉన్నాయి. దీంతో ఈ గ్రూప్ నుంచి భారత్ సూపర్-8కు చేరడం ఖాయం. ఈసారి టి20 ప్రపంచకప్ టైటిల్‌కోసం మొత్తం 20 జట్లు బరిలోకి దిగనున్నాయి. ఒక్కో గ్రూప్‌లో ఐదేసి జట్లు చొప్పున మొత్తం 20 జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. లీగ్ దశ ముగిసిన తర్వాత ప్రతి గ్రూప్‌లో టాప్-2లో నిలిచిన రెండు జట్లు అంటే.. మొత్తం ఎనిమిది జట్లు సూపర్-8కు చేరనున్నాయి. సూపర్-8కు చేరిన ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. ఆ గ్రూప్‌లో ప్రతి జట్టు మిగిలిన మూడు జట్లతో మూడు మ్యాచ్‌లు ఆడనుంది. మూడు మ్యాచ్‌లు ముగిసిన తర్వాత రెండు గ్రూపుల్లో టాప్-2లో నిలిచి రెండు జట్లు సెమీస్‌కు చేరనున్నాయి. జూన్-2న అమెరికా, కెనడా జట్ల మధ్య డెల్లాస్ స్టేడియంలో జరిగే తొలి మ్యాచ్‌తో ఈ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ ఉదయం 6.00గం.ఎలకు జరగనుంది. ఇక భారత్ జూన్ 5న ఐర్లాండ్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ టోర్నీకి ముందు టీమిండియా బంగ్లాదేశ్‌తో ఏకైక వార్మప్ మ్యాచ్‌ను ఆడనుంది. ఐపిఎల్ ముగియడం తో టీమిండియా ఆటగాళ్లంతా ఇప్పటికే న్యూయార్క్ చేరుకున్నారు.